REGD N No 45
ని 3813

విడిపత్రిక ౦-౧

గోలకొండ పత్రిక.

ప్రతి సోమ, గురు వారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక.

102915

సంపుటము ౧౯ ● హైదరాబాదు దక్కన్ తా, శ. ౧౯౬౬ తారణ సం, మాఘ బ, ౧౧ (౨-౩-౧౯౪౫ ప.) గురువారము ● సంచిక ౭౬

రెడ్డిహాస్టల్ రజతోత్సవము ★

(శ్రీ) బి. రామచంద్రారెడ్డిగారి అధ్యక్షత

మూడవ దినచర్య

౩ వర్తమాన ఆదివారము సాయంకాలము ఫొటో తీసుకొన్న తర్వాత రెడ్డిహాస్టల్ బాలుర కుస్తీ పోటి ౧౦ నిమిషములు జరిగెను. తర్వాత పాతకొత్తవిద్యార్థులకు మగ్గం పందెం (టగ్ఆఫ్ వార్) జరిగెను. అందు కొత్త విద్యార్థులు గెలిచిరి. తర్వాత ౭ గంటలకు సభ ప్రారంభమయ్యెను. ప్రార్థనానంతరము ఆంధ్రవాఙ్మయము అను విషయమును గూర్చి శ్రీ ఆచార్య తణికెళ్ళ వీరభద్రుడు ఎం. ఏ. గారు ముప్పావు గంటకాలము ఉపన్యసించిరి. సభ్యులు వారి చక్కని యుపన్యాసాన్ని చాలా ఆనందముతో వినిరి. తర్వాత "రెడ్డియుగ భాషాసేవ" అను విషయమును గూర్చి శ్రీమాన్ దూపాటి వెంకటరమణాచార్యులవారు ఓరుగల్లునుండి తాముఆ రాజాలేనందున వ్యాసముగా వ్రాసి పంపిరి, దానిని శ్రీ పండిత ఆదిరాజు వీరభద్రరావు గారు చదివి వినిపించిరి. తర్వాత రెడ్డిబాలికల హాస్టలు బాలికలలోను రెడ్డిహాస్టలు బాలురలోను వివిధశీలనములందు ఉత్తమముగా గెలుపొందినవారికి రజతోత్సవ చిహ్నముగా రెడ్డిహాస్టల్ మోనోగ్రాంతో రంగులతో ముద్రితములైన వెలగల రజత పతకములను అధ్యక్షులవారు బహుమానములుగా ఇచ్చిరి తర్వాత రజతోత్సవ స్మారకముగా శ్రీ అధ్యక్షులవారున్నూ శ్రీ రా. బ. వెంకటరామారెడ్డిగారికిన్నీ వెండియొక పతకమును శ్రీ పింగిళి వెంకట రామారెడ్డిదేశముఖుగారు సమర్పించిరి.

తర్వాత రజతోత్సవమునకు సర్వ విధాలా తోడ్పడి సహాయముచేసిన వారినందరినీ పేర్కొనుచూ కార్యదర్శిగారగు శ్రీ ఆర్. దామోదరరెడ్డిగారు ఆ రోగ్యముతో నున్నందున వారి సత్వరారోగ్యమునకై ప్రార్థించుచూ వారిస్థానములో సురవరము ప్రతాపరెడ్డిగారు కృతజ్ఞతలర్పించిరి — ఈ క్రింది వారందరు ముఖ్యముగా పేర్కొనబడినవారు,

రసద్ నాజింగారు వారి సహాయాధికారిగారు, మునిసిపాలిటీవారు నీటిసప్లయివారు విద్యుచ్ఛక్తివారు మున్నగు సర్కారీ శాఖలవారు మీజాన్ తెలంగానా రయ్యత్ ముషీర్ దక్కన్ గోలకొండపత్రికవారు శ్రీ మాడపాటి హనుమంతరావు గారు శ్రీ బొజ్జం నర్సింహులు గారు (వీరు సభామంటపాలంకారాలు భోజన వసతులు విచారించుకొన్నట్టివారు) తర్వాత హాస్టలు మూలనిధికై ద్రవ్యమొసగుచేసిన వారిలో ముఖ్యులగు వారినందరినీ విద్యార్థులనుగూడా మరచిపోకుండా పేర్కొని కృతజ్ఞతలు తెలిపిరి. కుర్చీలిచ్చిన వై.యం.సి. ఏవారు పీటలిచ్చినతుల్జా భవాని వారు పాత్రలిచ్చినసేటు మురళీధర్ చున్నీలాల్ గారు బియ్యం సప్లయి చేసిన శ్రీ రావుల రంగారెడ్డి గారు రావి భద్రారెడ్డిగారు టెంటులు సప్లయిచేసిన మేడిచల్ వెంకటలాజయ్యగారు గుజ్జడు గోపాల్‌గారు. పన్నాలాల్ లాహోటీగారువద్దకొండ నరసింహారావు గారు శ్రీమతి రంగమ్మ ఓబులరెడ్డిగారు. రెడ్డిహాస్టలు గ్రూపువారు అధ్యక్షులను పిలిపించుటలో సహాయపడిన శ్రీ ఆచార్య తణికెళ్ళ వీరభద్రుడుగారు మున్నగువారందరిని మరచిపోకుండా పేర్కొని కృతజ్ఞతలు తెలిపిరి. ఆహ్వానాలు తెలిసినవారందరికిన్నీ టప్పాలో పంపియుండిరి. కాని హాస్టలువారి దురదృష్టముచేత పలువురు తమకు చేరలేదని తెలుపుటచేత సభలో తప్పులన్నిటినితమపై వైచుకొని హాస్టలు పక్షనక్షమాపణమును కోరుకొనిరి

తర్వాత శ్రీ అధ్యక్షులవారు సభను ముగించుచూ తమ అపూర్వానందమును వెలిబుచ్చిరి. ఇంతటి గొప్పపని యిక్కడజరుగుచున్నందులకానందించిరి గుంటూరులోతామున్నూ మరికొందరు మిత్రులున్నూ ఒక హాస్టలును స్థాపించుటకై ౧౨ వేలకు పైగా వసూలు చేసితిమనియు కాని అప్పట రెండు పార్టీ లేర్పడి పని నిలిచిపోయినదనియు తమ విచారమును తెలిపిరి. ఈ హాస్టలునకు మూలభూతులైన శ్రీ రాజాబహద్దరు ప్రభృతుల కొనియాడి తమ ఉపసంహారోపన్యాసమును ముగించిరి

తర్వాత శ్రీ పి ని. నరసింహారెడ్డిగారు తుదిదినము అందిన మరికొన్ని సందేశములనుచదివి వినిపించిరి. ఖమ్మములోని కమ్మ హాస్టల్ అధ్యక్షులగు శ్రీ తే. కోటయ్యగారు సందేశమంపిరి.

"తాము చేయుచున్న కృషి పరిరముగా తదితర సంస్థలు వసతిగృహములకు ఆదర్శప్రాయమై అట్టి సంస్థలకు చేదోడు వాదోడుగా ఉండెదరని కోరుచున్నాము" అనివారు వ్రాసిరి. ఆంధ్రవిద్యాపీఠమందు గ్రంథపాలకులుగా ఉన్న శ్రీ పి. కొండారెడ్డిగారు తమ విపులమగు సందేశమంపిరి. శ్రీ కిష "దాను గోపాలదాసుగారు (హైదరాబాదు)గారు అనారోగ్యమువల్ల రాజాలనని తమ శుభసందేశమంపిరి.

తర్వాత రాజాబహద్దరు వెంకటరామారెడ్డిగారు మహోత్సవాంతలో ప్రోత్సహించిన వారందరికిన్ని తమ కృతజ్ఞతను తెలిపిరి పిమ్మట రెడ్డిబాలికల మంగళములతో మంగళప్రదముగా మహోత్సవములు ముగిసెను.

ఈ యుత్సవములలో శ్రీ రాజాబహద్దరుగారి తైలపటా విష్కరణము శ్రీ నవాబ్ 'సర్' మెహ్దీ యార్జంగు బహద్దరుగారిచే తుది దినము జరుగవలసి యుండెను. నవాబుగారి కనుకూలములేక ౪ వర్తమాన ప్రాతఃకాలము ౯ గంటలకు జరిగెను, అప్పుడు కూడా సభకు జనులు బాగా వచ్చియుండిరి స్త్రీలు కూడా వచ్చియుండిరి, నవాబుగారు శ్రీ రాజా వెంకట రామారెడ్డిగారి గుణగణములను ప్రశంసించి వారు శాశ్వతముగా విద్యాప్రియులని యువవిద్యార్థులగుదురని చెప్పుచు పటావిష్కరణము కావించిరి. తైలపటాన్ని హాస్టల్ విద్యార్థులగు చిరుమల రెడ్డిగారు మల్లారెడ్డిగారున్నూ చిత్రించినారు. ఈ విధముగా రెడ్డిహాస్టల్ రజతోత్సవసభలు మహోత్సాహపూర్వకముగా ముగిసెను

రెడ్డిహాస్టలు రజతోత్సవమున
అర్పించిన

స్వాగత పద్యములు

కవి- శ్రీయుత గార్లపాటి రాఘవరెడ్డిగారు

౧

స్వాగత మార్యులార! సక
లాంధ్ర జగత్ప్రప గీయమానశౌ
జోగరిమాభి రంజిత య
శోవిభ వాంఛితులార! త్యాగశీ
ల్యాగములార, మీ మృదు ప
దాంబుజ జన్యపరాగపుంజసం
యోగమునన్ పవిత్రమయి
యొప్పెను హాస్టలపూర్వ దీప్తులన్.

ఉ. నీ సకసద్వివేకమును
నీ నృపనీతివి శారదత్వమున్
నీ సముదార భావమును
నీ యొనరించిన లోకసేవయున్
వానికినెక్కు, కొండపయి
భాసిలు దీపము నీవు! రామచం
ద్రా! సకలార్థ కోవిదః స
భాధిప! స్వాగత మాదరింపవే.

సీ. కత్తిత్రిప్పుటయందు * కవితచెప్పుటయందు
గృతముఖత్వముగన్న - రెడ్డివారు
ధైర్యసారనిధాభి * శౌర్యసంపత్ప్రౌఢి
విక్రమించినయట్టి — వెలమదొరు
కాంతచిత్తములోడ * క్షాత్రధర్మశ్రీల
గండుమీరిన యట్టి-కాకవరు
నిరుపమచోళ్శక్తి * నిఖిల కార్యాసక్తి
గిడిదేటి మించిన - కమ్మవారు

గీ. కాంచిన యశోకమునుగని * ఖ్యాతమయిన
రెడ్డి వసతిమందిరము ని * ర్మించిదాని
నెలమి లలితకళావల్లి * కళకు నాల
వాలముగ దిద్దు మీకు ను * స్వాగతంబు

ఉ. రెడ్డి వసత్యగారమున
శ్రీ.....పేర మొనర్ప రేబవల్
సద్దనుటాని భరమును
నైచిన వేంకట రామరెడ్డి మే
ట్దొడ యశంబు చీకటుల
ద్రోసి వెలుంగును దీపవర్తికయై
రెడ్డి నికేతనంబుం వరి
షగరిష ద మల్ వెలార్చుచున్.

సీ. దూషితాచారముల్ * పదిముట్టి సంఘము
త్యస్పృతాపర్వమై * యొప్పుదాక
హెచ్చు తప్పులవాని * గచ్చువిచ్చె జాతి
ఏక భావమున తే * రెత్తుదాక
అనుకృతి వ్యామోహ * మపగతంబయికావ్య
ఓశ జీవంశిల రోక * గావిలుదార
స్వస్వరూపానదీ * జ్ఞానశమయి దేశ
మెపురూపమగు శోభ * నందుదాక

గీ. విశ్రమించుట కెంతైన * వీలుకలదె!
తనువు మనము ధనంబును * ధారవోసి
ముందు నేనంటె నేనని * పోటుమిగిలి
కార్యదీక్ష నిబద్ధకం * కణుబునందు!

సీ. లలితకళాకౌశ * లంబును జానీయ
భావసంతతికి సం * జీవి జేసి
కావ్య సుధారస * కలితోక్తి సత్కార్థ
పుంజమ్మునకు బంధ * పొందుజేసి
శాస్త్రవిజ్ఞానంబు * సత్ప్రయోజనసిద్ధి
కిమ్మైన ఉపకర * ణమ్ముజేసి
దేశవాశ్రితవే * దివ్యంబు నిజదేశ
కల్యాణమున హాత * కట్టుచేసి

గీ. వన్నె కెక్కిన జ్ఞానసం * పన్నులార
రెడ్డిహాస్టలు విద్యాధి * వృద్ధిగోరి
వచ్చిన వదాన్యులార సు * స్వాగతంబు
హృదయ పూర్వకముగ సమ * ర్పితముమీకు

---

(౨)

శ్రీ చెన్నారెడ్డిగారు బి. ఏ. ఎల్. ఎల్. బి.
(కొడంగల్ తాలూకా)

సౌజన్య లావణ్య సత్యవ్రతావులో
సద్యశోధనులార స్వాగతంబు
సహజ విక్రమధైర్య సాహసౌదార్యులో
సద్ధర్మవరులార స్వాగతంబు
దేశోపకార సందేశాను వర్తులో
త్యాగైక ధనులార స్వాగతంబు
అఖిలాంధ్రదేశ మందకళలంకీర్తి
నంభోగులో మీకు సుస్వాగతంబు
పారమతులార మీకు సుస్వాగతంబు
సచ్చరితులార మీకు సుస్వాగతంబు
మహితగుణులార మీకు సమాదరంబు
సంఘసంస్కారులార సుస్వాగతంబు

ఉ. ఇద్దచరిత్రులార ఇపుడిద్దరి జేరియు రెడ్ల విద్యసం। వృద్ధికిగాను వారి సుఖవాసము భోజనమాదులందు పెం। శ్రద్ధ వహించి ఈ వసతి సౌధము రాజిల జేయసద్ధియున్ । పెద్దగ సాగుచుండెగద పేర్కొను నిర్వదియైదు యేడులన్ । సద్దుగ వెండి పండుగను బాగుగజేయుట శ్రీయ మెంతయున్ ।

సంతత కవితాస్రవంతి నిదారించి
అనవేమరెడ్డియై వెనయవలయు
అసమాన కావ్యముల్ పనసిర రచియించి
మల్లరెడ్డిగను రంజిల్లవలయు
అలఘువిక్రమ కళాబల సాహసంబుల
సోమనాద్రిగను శోభిల్లవలయు
శరణాభిలాషైతన శౌర్యముజూపిన
సదాశివరెడ్డియై దనరవలయు
గానరెడ్డికిశోరముల్ గానకవిత
బాహుబలధైర్య శౌర్యముల్ ప్రబలముగను
అభ్యసింపుచు లోకమందరులకీర్తి
నందెదరుగాత పెద్దలానంద మంద.

[మేము పద్యముల ప్రకటింపము. హాస్టలువారి ప్రత్యేక ప్రార్థనపై మానియమానికి అపవాదప్రాయముగా వీటిని ముద్రించుచున్నాము. గో. ప.]

రెడ్డిహాస్టలు రజతోత్సవము

శ్రీ పి. రామచంద్రారెడ్డిగారి ద్వారపోగైన విరాళములు.

శ్రీయుతసాదిరము పతిరెడ్డిగారు దేశముఖు	రు ౧౦౦
" నారాయణరావు దేశముఖు ముత్యంపేట రా॥ జగత్యాల	రు ౧౦౦
శ్రీయుత పెనరునరోత్తమరెడ్డి దేశముఖు పులుకుర్తి రా॥ వరంగల్	రు ౫౦
మొత్తము.....	౨౫౦

రజతోత్సవ నిధికై విరాళము లొసగిన వారలకు మా హృదయ పూర్వకముగ వందనములు

ఆర్. దామోదరరెడ్డి

గమనిక

మా కార్యాలయమునకు క్రొత్త మెషిను వచ్చుటచేత, ప్రాతక్రొత్తల మధ్య పత్రిక వెలువడుటకు కొంచెమాలస్య మగుచున్నది. దీనిని మా చందాదారులు గమనింతురు గాక. ముందు సకాలమునకు వెలువడు ఏర్పాట్లు చేయబడుచున్నవి

ఇట్లు
వ్యవస్థాపకుడు గో. ప.

---

౧౨ వ ఆంధ్రమహాసభ
మడికొండ

ది ౧౧, ౧౨, ౧౩ అర్దిబేహిష్టు (౨౨, ౨౩, ౨౪ మార్చి) గురు, శుక్ర, శని వారములలో వరంగల్లుజిల్లా మడికొండలో ఆంధ్రమహాసభ ౧౨ వ సమావేశము జరుగనున్నది. నిజాం రాష్ట్ర ఆంధ్రోద్యమచరిత్రలో అత్యంత ప్రముఖ పాత్ర వహించబోయే ఈ సమావేశము దిగ్విజయముగా చేయుటకై ఆహ్వాన సంఘమువారు ఏర్పాట్లను చురుకుగాసాగించుచున్నారు. మడికొండగ్రామం ఖాజీపేట రైల్వే స్టేషనుకు సమీపంలో నున్నది

ప్రతి నిధులకు భోజన, బస వసతి సౌకర్యములు ఏర్పాటు చేయబడుచున్నవి.

ఆంధ్రనాగరకతకు సంబంధించిన

వస్తుప్రదర్శనము

వరంగల్లు ఉస్మానియా కళాశాలవార్షికోత్సవసందర్భమున ౨౨ వ వర్తమాన ఫసలికి సరియైన ౨౩ ఫిబ్రవరి ౪౫ తేదీనఆంధ్రసంస్కృతికి సంబంధించిన వస్తుప్రదర్శనమొకటి యేర్పాటుచేయ నిశ్చయింపబడినది [ఆంధ్రుల సభ్యతయెడల నభిమానముగలవారెల్లరు మాకుసాయమొనర్చి యీకార్యమును విజయమొనర్చెదరని విశ్వసించుచున్నాము] అభిమానులెల్లరు ౧౫ వ వర్తమాన ఫసలివరకు ఆంధ్రసభ్యతకు జెందిన లిఖితప్రతులు లలితకళలకు సంబంధించిన వస్తువులు, ప్రాచీనమైన నాణెములు, దుస్తులు ,చిత్రములు, గ్రంథములు. ఆయుధములతో అలంకరించుకొను వస్తువులు మున్నగువానిని వరంగల్లు ఉస్మానియాకళాశాలఉపాధ్యాయులగు శ్రీయుత వారు శ్రీనివాసరావుగారియొద్దకు పంపప్రార్థితులు. వివరములు తెలియగోరువారు శ్రీయుతబాదు శ్రీనివాసరావుగారితో ఉత్తరప్రత్యుత్తరముల మూలముగాని లాఠీపోస్టుయముగా సంభాషించిగాని తెలిసికొనవచ్చును.

గోలకొండ పత్రిక

తారణ సం॥ మాఘ బ॥ ౧౧ గురువారము

రెడ్డిహాస్టల్ రజతోత్సవం

హైదరాబాదు రెడ్డిహాస్టల్ రజతోత్సవం ఉల్లాసముగానూ వైభవముగా చక్కగా జరిగి ముగిసినది. ఈ యుత్సవమును ఈ ఘోర కాలములో అనగా తిండికొరత బెలుగురు నిషేధం, సభల నెలవు, పెట్రోలు రేషను, చాపుమాత్రము సంభవించని ప్రయాణము. విపరీతమగు ధరలు, చోరబజార్లు, దేశరక్షణ ఆర్డినెన్సులు, మున్నగువాటితో నిండిపోయిన ఈ కాలములో ఈ రజతోత్సవం ఇంత చక్కగా జరిగినదంటే అది మెచ్చుకోదగినది. ప్రభుత్వమువారు ఈ సభకు సుముఖులై సహాయపడినందులకు వారికి ధన్యవాదము లర్పించవలెను.

రెడ్డిహాస్టలు పెరుగని ఆంధ్రుడుండడు. ఇది ౧౯౧౮ లో స్థాపితమైనదని కార్యదర్శి నివేదికలో తెలిపినారు. అందిప్పుడు ౧౫౦ కి పైగా విద్యార్థులున్నారనియు స్థలాభావముచే మరి అనేకులను నిరాకరించుచున్నారనియు తెలిపినారు. ఈ హాస్టలుకు సొంతభవనాలు ౧ లక్ష లవిలువచేయునవి కలవు. ౧౦౦౦౦ గ్రంథములగల రెడ్డిగ్రంథాలయముకలదు. ఇట్టివి కరములతో ఈహాస్టలు ఎంతైనను వృద్ధికి రాగలిగినదై యున్నది.

ఈహాస్టలునకు అనుబంధముగా హాస్టలువారిచే స్థాపితమైన రెడ్డిబాలికల వసతి గృహమును ౨౫౦౦౦ రూపాయిల వ్యయముచేసి భవనము కట్టించి స్థాపించినారనియు అందరి బాలికలకు కొందరికి వ్యేపేట విద్యావేతనములను రెడ్డిహాస్టలు కార్యవర్గమువారిచ్చుచున్నారనియు తెలిపినారు. దీన్నిబట్టి రెడ్డిసంఘమువారు బాలురకేకాక బాలికలకునూ విద్య నేర్పించు విషయములో మంచికృషిచేయుచున్నారని స్పష్టమవుతున్నది. రెడ్డిబాలికల హాస్టల్ వయస్సు ఇప్పుడు ౧౫ ఏండ్లు. ఇక ౧౦ ఏండ్లకు దీనికినీ ఇప్పటి బాలురహాస్టల్ రజతోత్సవముకంటే పదంతలు మించిన వైభవముతో రజతోత్సవము చేయుదురు గాక.

అన్ని సంస్థలకును కలిగిన లోపమే రెడ్డిహాస్టలుకునుకలిగినది. ఆహ్వానసంఘాధ్యక్షులగు శ్రీమంతు రాజా సోమేశ్వరరావు బహద్దరుగారు తమస్వాగతోపన్యాసములో రెడ్డిహాస్టలుకు ద్రవ్య మనుకొన్నంత ప్రోగుచేయుటకు ధనమిచ్చు దాతలలోపం కాదనియు కార్యకర్తలలోపమే యనియు తెలిపినారు. ఆదేమి గ్రహచారమో తెలంగాణాను తీరని వ్యాధిగా [illegible] పరిమోకటి యేర్పడినది. [illegible] టాలుచేయక ప్రతిదినము ప్రజాహిత సంస్థలకు కొంతకాలమిచ్చి రెక్కలతో పలోపమున్నా రేపంటా వ్రాసిపెట్టి [illegible] లను సాగించువ్వారు [illegible]. ఇంతకు మననాయకులు యువకులలో ఇట్టి కార్యదీక్షను సృష్టించవలసినవారయి యున్నారు.

రెడ్డిహాస్టలు [illegible] హవా [illegible]. [illegible] రెడ్డిసంఘమును రెడ్డిహాస్టలును. రెడ్డిబాలికల హాస్టలు [illegible] కార్యకర్తలు [illegible] [illegible] చేయుంచవలసినవారై యున్నారు. [illegible]

[illegible]

అనేక రెడ్డిహాస్టలులు దీనిక్రిందకి రాగ లవు. కొన్ని వచ్చుటకు సిద్ధముగానే ఉన్నవనియు వినినాము.

చివరక హాస్టలు రజతోత్సవం చేసినామని సంతోషించితే చాలదు. రెడ్డిహాస్టలు ను ఒక ఆదర్శన సంస్థగా చేయు బాధ్యత కార్యకర్తలపైకలదు. రెడ్డిహాస్టల్ బాలురనిన క్రమశిక్షణ కలవారనియు మంచి నడవడి కలవారనియు వినయపరులనియు ఆటపాటలలోనేకాక విద్యయందును వారే ప్రథములనియు అందరిచే అనిపించునట్లు చేయవలెను. ఇంతవరకు కార్యదర్శిగా ఇంచుమించు ౧౮-౧౯ సంవత్సరాలు పనిచేసిన శ్రీ ఆర్. దామోదర రెడ్డిగారు అనారోగ్యమువేత విరమించుకొన్నారని సభలో తెలిపిరి. వారిదివరకు చేసిన సేవకు రెడ్డిసంఘమువారు కృతజ్ఞులరనకబడుచుచు వారి సత్వరారోగ్యముకై ప్రార్థింపవలెనని కోరుచున్నాము.

రెడ్డిహాస్టలుపై ఆంధ్రుల కందరికిన్నీ అభిమానం కలదు. అంతేకాదు, ఆంధ్రేతరులున్నా మహమ్మదీయులున్నా మంచి అభిప్రాయమును కనబరచినారు. సర్వజనప్రియమైన ఈహాస్టలును ఈరజతోత్సవ సందర్భమున అభినందిస్తున్నాము.

ఈరజతోత్సవమునకు హాస్టలుయొక్క ౧౯౨౦ ప్రాంత విద్యార్థులందరునూ రాకపోయినను ౧౫౦౦ పైబడే వచ్చెనని కార్యదర్శి సభలో ప్రకటించిరి. "ఈసభయొక్క యీవైభవమును, ఈమహోత్సవమును, ఈమహోత్సవమును చూచుటకు నోచుకొనని పాతవిద్యార్థులకన్న దురదృష్టవంతులుండరు" అనికార్యదర్శిగారుచెప్పిన వాక్యాలంతయు సత్యముతైనవని లంటున్నాము.

ఈ హాస్టలుకు స్వర్ణోత్సవమును వజ్రోత్సవమును అనగా షష్టిపూర్తిని, శతాబ్దోత్సవాన్ని కోరుతున్నాము.

మోటర్ల యజమానులకు గమనిక

బ్రిటిషిండియా ప్రభుత్వమువారు మోటారు వైర్లవయస్సును పొడిగించే చిన్నాలుకొన్నిఇంగ్లీషుపత్రికలలో ముద్రించినారు. అవన్ని మేము తర్జుమా చేసి ప్రకటింపజాలము. అఖిలాభారతవారు ఢిల్లీలోని ఇండియా గవర్నమెంటు వార్ట్రాన్స్పోర్టు డిపార్టుమెంటు అధికారికి వ్రాస్తే ఉచితంగా ఈ పుస్తకం దొరుకుతుంది. లేదా హైద్రాబాదు ప్రభుత్వ ప్రచురణ శాఖవారికి వ్రాసి ఈ పనిచేసి పెట్టండయ్యా అని కోరితే సహాయ పడుతారు.

ఈ సందర్భములో హైద్రాబాదు ప్రభుత్వము వారిట్లు తెలుపుతున్నారు, పాత టైర్లను రీట్రెడింగ్ చేయించుకోవలెను, దానికి రేషన్ అధికారి నడిగితే సహాయం చేస్తారు.

శ్రీ వాలమిత్రసంఘము

౧౫వ వార్షికోత్సవము

(వరంగల్)

[illegible] శివపురం [illegible] స్థాపించ [illegible] జరిగినది. [illegible] ప్రథమమునుండి చివరివరకు [illegible] ఉపన్యాసములు వినటంలోను తమభక్తిని వెల్లడించిరి, నం. శ్రీ వేముల సత్యనారాయణగారు [illegible] పరోపకారమును [illegible] శ్రీహరినామ [illegible]

[illegible]

[illegible] సంగ్రహముగా చెప్పిరి.

"[illegible] జిల్లా ద్వితీయ ఆంధ్రమహాసభ"

ఆహ్వానసంఘ సమావేశము

సూర్యాపేట ౨౫-౧-౪౫

ఈ దిగువ తీర్మానములు ఆమోదింపబడినవి:—

(౧) మొత్తం జిల్లాలో సరాసరి ౧౨౦౦౦ రూపాయలు జేయుటకును మొత్తం నగదు ఖర్చులు పోగా మిగిలిన గ్రామములను జిల్లా కార్యక్రమమును నడుపుటకు జిల్లా కమిటీకి అందజేయవలయును.

(౨) సహాయక కార్యక్రమమును చురుకుగా నడిపించుటకు ఈ దిగువ ఉపసంఘమునకు అధికార మిచ్చుచున్నారు.

(౩) జిల్లా సభతో బాటు జిల్లా మహిళాసభ, ఆటల పోటీలు, పశు ప్రదర్శనము జరుపబడును.

(౪) వాలంటీర్లను సుమారు ౫౦౦ మందిని సమీకరించవలెను.

(౫) సభ వీర్పాట్లకు గాను ౩౦ బస్తాల బియ్యం ౧౫ బండ్ల కట్టెలు, ౧౫ డబ్బాల కిరసనాయిలు, ఒకబస్తా పంచదార ఇతర వస్తువులు సమకూర్చవలయును,

(౬) మహాసభ స్థలము, పెంకాలునిర్మించుటకు సూర్యాపేట—హైద్రాబాదు రోడ్డు ప్రక్కన యున్న వెంకట బుచ్చయ్యగారి స్థలాన్ని నిశ్చయించడమైనది.

(౭) మహాసభ తేదీలు ౨౦-౨౧ ఫర్వర్ది ౪౫ సాలున సూర్యాపేట స్థానికముగా జరుపవలయును.

పన్నెకొండ తిరునాళ్ళు

స్వ. వి.

ఈ తిరునాళ్ల ప్రతిసంవత్సరము మాఘమాసములో జరుగును. యథాప్రకారము ఆదివారమునాటిరాత్రి వహోత్సవము జరిగినది. టీకాలు తీయుదుర యుద్ధములో బలవంతముగా పట్టుకొనిపోదెరనే భయమువల్ల ప్రతిసంవత్సరము జనసమూహముకన్న ముప్పావు జనము తక్కువవచ్చినది. ఈవత్సరము జూదము, పరేలా మొదలగుఆటలు బొత్తిగాలేవు. దేవాలయములో జనులకు రాకపోకల ఏర్పాట్లు చేయుటకు స్కౌటు విద్యార్థులు ఐదిదిక్కులనుండి వచ్చి సహాయపడిరి. కాని కొందరు గర్భగుడిలో పాపరక్షణలో నిలిచి సిగరెట్లు పీల్చుచు జనసమూహాన్నిసడ్డుచుండిరి. స్కౌటువిద్యార్థులు సిగరెట్లను పీల్చుచు పందిరులు సభలలో జనసమూహమును నడ్డుచుండిరి. రథోత్సవములోను సాయంత్రము సున్నాయి, డోలు, గానసభ జరిగేవయమునకు రహదారి సీలుగారుగాకు వయచేయగ సభకులకు వారికి విందు సౌకర్యములు కలుగజేయుటలోనే పూజారిగారు నిమగ్నులైరి.

గోలకొండ గంథాలయము

ఆంధ్రుల చరిత్ర

రచయిత. శ్రీ బంతవల్లి దాలయ్య శేషగిరావు ప్రకాశకులు. ఆంధ్ర వర్షిషంగు కంపెని, సుల్తాన బజారు హైద్రాబాదు.

పుటలు ౧౨౫ వెల ౧-౮-౦

ఇది సి. రా. ఆంధ్ర సారస్వత పరిషత్తువారి ప్రథమ ప్రచురణము. ఆంధ్రుల చరిత్రను మొదట ౩ సంపుటములలో రచించినవారు శ్రీ చిలుకూరి వీరభద్రరావుగారు. అందిప్పుడు మొదటి రెండు భాగాలు దొరకుటలేదు. పైగా కొన్ని విషయాలలో మార్పు అవసరమైనది. మరియు శ్రీ చిలుకూరివారు వచ్చె [illegible] విశేషంగా [illegible] మొదటి ప్రయత్నానికి అవి అవసరమే కాని జనసామాన్యానికి ఒక సంగ్రహ గ్రంథావసరము చాలా కాలమునుండి యుండెను, ఆయవసరాన్ని సాధ్యమైనపై సర్వజనాను రంజకమైన యీ సారస్వతపరిషత్తు తీర్చినందుకు ధన్యవాదము లర్పింపవలెను. ఈ చరిత్రలో ఆదికాలమునుండి వేలరేయ బ్రాహ్మణమంతరి ఆంధ్రరికాని చర్చనుండి మొదలు [illegible] పతనానంతరమువరకు చరిత్రను [illegible] సంగ్రహించి ముద్రాక్షేపము [illegible]. [illegible] గోలకొండ రాజ్యము [illegible] ఆంధ్రుల [illegible]

[illegible]

కమ్యూనిస్టు కార్యకర్తల బహిరంగ వివాదము

ఆచరణలోశూన్యము

ఆంధ్రమహాసభ, ఖమ్మం తాలూకా కమిటీలో జాతీయ కార్యకర్తలకు తావులేదు,

౩౦-౧-౪౫నాడు ఆంధ్రమహాసభ ఖమ్మంతాలూకా కమిటీ సూరిన ఎన్నికలు శ్రీ బయ్యపరెడ్డి హనుమయ్యగారి అధ్యక్షతన జరిగినవి. నూతన కమిటీ సభ్యుల పేర్లను సూచించగానే జాతీయకార్యకర్తను సభ్యునిగా నుండుటకు వదరిని సూచించితిని కాని ప్రయోజనం లేకపోయెను. కమిటీ కార్యదర్శిగారైన దావిక్ష జానకి రామయ్య గారు గంభీరోపన్యాసమిచ్చుచు ఆ జాతీయ కార్యకర్తయేదో వకరెండు గ్రామములలో తిరిగి పనిచేసినారనియు పూర్తిగా చేయలేదనియు అట్టివారిని ఎన్నుకొన కూడదనియు వోటర్లను హెచ్చరించిరి. వారు వకటిరెండు గ్రామములలోకాదు ఇంకను తిరిగి పని చేసినారనియు ముఖ్యముగా జాతీయ కార్యకర్త అగుటచే ఎన్నుకొన వలయుననియు నేను చెప్పితిని. కాని వోటుకు పెట్టగానే జాతీయ కార్యకర్తకు వోటమి కలిగెను. నన్ను యిదివరకే అదృష్టవశాత్తు ఉమ్మడిగా కమిటీఎన్నికలలో ఉపాధ్యక్షునిగా సూచించిరి. ఇక్కడ వివాదమునకు, వరంగల్‌జిల్లా రెండవ ఆంధ్రమహాసభ వర్కింగ్ తీర్మానములకు బదిత విరుద్ధము ఆంధ్రమహాసభలో అభ్యుదయము గావున్నది యని యేదో వక పార్టీకి చెందిన కాదని యం సమ్యానిస్టు కార్యకర్తలు చేయు వాదనిము ఆచరణలో శూన్యమైనవి. కమిటీలో అందరు వకే పార్టీకి చెందిన వారుండుటవలన ఇతర జాతీయ కార్యకర్తలకు తావులేకపోవటము ఎన్నికల సమయములో కార్యదర్శులలో నొకరైన శ్రీ యల్ నరసింహారావుగారు సభపై అసభ్యత ప్రవర్తించు జానకిరామయ్యగారి డిక్టేటర్‌షిప్పువారి అధి[illegible] ప్రసంగములుచూచి ఇక్కడి వివాదములు వద్దని [illegible] తెలుసుకొని నేను ఉపాధ్యక్షుడుగా నుండుటకు ప్రాతపూర్వకముగా నిరాకరించి శలవుపుచ్చుకొంటిని అకమిటీలో జాతీయవాదులు యెవరులేరు

ఇట్లు

వావా వెంకటకోటయ్య

పరశురామ [illegible]

౪-౪-౫౪ నాడు తాలూకా [illegible] చెందిన బురద [illegible] రాయుడు [illegible] రామయ్య అను వ్యక్తి గృహము అంటుకొనెను [illegible] అగ్ని [illegible].

[illegible] తమ ఇల్లు [illegible] "[illegible]" అని [illegible] ఆ రాత్రి గడుపు [illegible].

గృహముల [illegible] జనసమూహముయొక్క రోదనలు, [illegible] బాలికలు [illegible] చూడ [illegible] వారికి [illegible]

ఈ గ్రామములో ఒక "సాధనకుడి" సాహుకారు [illegible] (పల్లెకు గురి) [illegible] ప్రభుత్వముచే [illegible] కాని ఈ గ్రామములో [illegible] నివసించు [illegible] ఈ గ్రామమునకు క్రొత్త పంటలు [illegible] [illegible] ఈ గ్రామమునకు [illegible] సహాయం చేయుట అవసరం.

ఇంగ్లండులో రంగులగిరాకీ

[illegible] ఇంగ్లాండులో [illegible] గిరాకీ ఉన్నది [illegible] రంగులు [illegible].

[illegible] ప్రకటించి [illegible]

[illegible] ఇంగ్లాండులోని [illegible] మిత్రుని ద్వారా [illegible] ఏర్పాటుచేసినారు [illegible]

[illegible] తెలియనట్లుండలేక [illegible]

పశుగుల బాధ

[illegible] ప్రాంతములోనిరెండు [illegible] "[illegible]" (గాలికుంటు) వచ్చి యున్నది. అందులో పశువులకు [illegible] ఆవ్యాధి [illegible] గ్రామములన్నిటా సంచారము చేయుచున్నది. [illegible] పశువుల [illegible] పూర్తి ధ్వంసం చేస్తున్నది. ప్రభుత్వమువారు [illegible] పశువుల నష్టపడుచున్నారు ఇంతవరకు [illegible] వెటర్నరీ డాక్టర్లు [illegible] ప్రచారం [illegible]

ఎస్ భూపతిరెడ్డి

హైద్రాబాదు స్టేట్ [illegible] ప్రకటించి [illegible] సికింద్రాబాదులో [illegible] గౌరవన్యాయాధిపతిగాను మునిసిపల్ కమీషనర్‌గారు నియమించిరి.

సర్కారీ ధాన్యం — గం|డాళ్లతూకం

సిరిసిల్లా తాలూకాయందున్న సర్కారీ ధాన్యం గం|డాళ్ల తూకముపై [illegible]

టి- కిష్టయ్య
సిరిసిల్లా

అంధ్రమహాసభ సిరిసిల్లతాలూకా

కమిటిఎన్నికలు

[illegible]

ఆంధ్ర విద్యాలయము

(విలేఖ) హైదరాబాదు

8 ఫిబ్రవరి (శనివారము) నాడు [illegible] శ్రీ [illegible] B.A.BT. గారు శ్రీ [illegible]

[illegible]

నూతనవధులకు ఆహార నిబంధన

డాక్టర్ [illegible]

బాలికల ఉన్నత పాఠశాల

(విలేఖ)

[illegible]



షర్లా నస్యము

నిర్మలమైన పొగాకుచే తయారుచేయబడినది. ఒకసారి ఉపయోగించి చూచిన దానిగుణము మీకు తెలియును.

ప్రతి దుకాణములో దొరకును.

హాబ్బి డబ్బి

రిజిష్టర్ సర్కార్ [illegible]

పిల్లల రోగముల కోసము [illegible] జ్వరము కడుపునొప్పి [illegible] ఉబ్బసము నిమోనియా మరియు పిల్లల అన్నివిధములైన వ్యాధులకు రామబాణము వంటిది.

[illegible] మాత్రల వెల [illegible] రూపాయి
[illegible] మాత్రల వెల [illegible]
[illegible] రీతితో దొరకును

ప్రతి గ్రామములో
ఏజంట్లు అవసరము

మీరు తొందరగా దరఖాస్తుజేసిన యెడల చాలాకమీషను ఇవ్వబడును

దేశీ దవాఖానా

[illegible] నెం. [illegible]
బంజాహి మార్కెటు వద్ద
హైదరాబాదు - దక్కన్

ప్రకటన

హా|రాజు చింతకాయ, తునికి ఆకు సన్ 1363 ఫసలీకొరకు అబుమహక్కుమ మొత్తమది మాలు ముస్తేటు అనరేబలు రాజధరం కరణ్ బహదూర్ (ఆసఫు జాహి)

సమస్త జనులకు తెలియజేయడమేమనగా మా [illegible] గ్రామములు మిరిజపురం, సనుకంటి, చిరుమడక, తా॥ అమీరుపేట లాజుపేట, కేశక్ గూడ సోలపేట, [illegible]పురం తా॥ తాండి కొండ కటకపల్లి, తా॥ పెద్దపల్లి జాగీరు చింతకాయ మరియు మిరిజపురం దోమర పోచంపల్లి [illegible] అమీరుపేట జాగీరు [illegible] సన్ 1363 ఫసలీ రోజు శనివారము [illegible] దప్తరులో [illegible]

ఇట్లు
మహమ్మదు [illegible]

గోలకొండ పత్రిక

Golkonda Patrika

Vol 19 No 76 | Publishea on every Movand and Thursday, HyderabaDn | 8 - 2 - 45

యుద్ధపరిస్థితి

రష్యా సైన్యం నిరాంటకముగా ముందుకు సాగుతూనే ఉన్నది. ఏ ఆటంకాలున్నా కానవచ్చుటలేదు. రష్యా సైన్యము జర్మనీ లోనికి దూరపడంది. జర్మనీ ముఖ్య పట్టణమగు బర్లిన్ నగరాన్ని మహా వేగంతో సమీపిస్తున్నది. స్టాలిన్ కొంతకాలం క్రిందట ఎవరు ముందుగా బర్లిన్ పట్టుకొంటరో వారు శత్రువునష్టములను ఆజ్ఞాపించు అధికారము కలవారై యుందురు అని చెప్పియుండెను. ఒహూళా అందుచేతనేమొ తానే ముందుగా సాగుతున్నారు. రష్యాన్ ఫిరంగుల మ్రోతలు బర్లిన్ వారల చెవులలో ధ్వనించుటకు మొదలుపెట్టినవని అంటున్నారు. హిట్లరు పూనకమువచ్చినవాడుగానేమొ పెద్ద ఉపన్యాసం జాడించినాడు. ఇంకా తాను పూర్తిగా చిత్తు కాలేదనిగప్పాలు నడుపుచున్నారు. దేవుడింకా తన జాతినే ఉద్ధరిస్తాడట. కమ్యూనిస్టు పిశాచాన్ని తన శక్తికొలదిఆగబట్టినాడట. దైవవిధిగా వేరుగా ఉండి జర్మనీ పడిపోతే అప్పుడు యూరోపునకు కమ్యూనిస్టు దెబ్బ కానరాగలదు అని వాపోయినారు. ఈ యుద్ధములో చిత్రమేమంటే రష్యాసైన్యమును ఎదుర్కొనుట చాలా శక్యమైన కాని ఇంగ్లీసు అమెరికా సైన్యాలను బెల్జియం హాలెండు ఫ్రాన్సు సరిహద్దులలో కట్టి కదలకుండా ఖబద్దార్ అని మాత్రం జర్మనువారు ఆగబట్టినారు. దీన్ని చూస్తే జర్మనీవారికి రష్యాతో సంధి ముందుగా చేసుకొనే ఆలోచనలు కనిపిస్తున్నవి. రష్యాతో సంధి చేసుకొన్నప్పుడు కటాలున జర్మనీ కమ్యూనిస్టు దీక్షను పుచ్చుకొంచేకూడా ప్రపంచం ఆశ్చర్య పడరాదు అని అనిపిస్తున్నది. ఇప్పుడు రష్యా సైన్యాలు బర్లిన్ నగరాన్ని ౪౫ మైళ్ళ దూరంలోనే ఉన్నదట. ఇంతదూరం వచ్చినతర్వాత జర్మనీవారు చావు ధైర్యముతో స్టెట్టిన్ అనే పట్నము వద్ద బర్లినుకు ౫౦ మైళ్ళ దూరమునా ప్రాణాలను తెగించి రష్యనులతో కలబడుతున్నారట. ఈ ౧౨ దినాలలో జర్మనీవారిది మూడున్నర లక్షల సైన్యం నాశనమైనదని అంటున్నారు. ఈ వారంలోగా రూజువెల్టు, ఛర్చిల్ స్టాలిన్ నియంతలు యూరోపులో ఎక్కడనో సమావేశమై ఆలోచనలుచేసి జర్మనీ నోడించినప్పుడు ఏమేమి షరతులుపెట్టి దాన్ని శాసనం చేయవలెను, అనె ఆలోచనలు చేస్తారట.

ఫిబ్రవరి ౫నాటి వార్తల ప్రకారము రష్యను సేనలు బర్లిన్ నగరాన్ని సమీపించినవనియు ఇక ఆ నగరం ౩౫ మైళ్ళ దూరములోనే యున్నవని అంటున్నారు. రష్యన్ సేనను మార్షల్ జుకోఫ్ అను సేనాని సేనల నడుపుచున్నారు. అక్కడ ఓడర్ అను నది కలదు. దాన్నికూడా రష్యన్‌సేనలు దాటుచున్నారట. జర్మనీ ఇదిగో లోబడింది, అదుగో షరతులొప్పుకొన్నది. ఒక జర్మన్ సేనాని ఇంగ్లాండుకు కెగిరిపోయినాడు, ఆ రెండు దేశాలతో సంధిషరతులను ప్రార్థించేదానికి వెళ్లినాడు, అని ఉడుకుడుకు వదంతులు ప్రపంచమంతా వ్యాపించుకొన్నవి. చర్చిల్ స్టాలిన్, రూజువెల్టులెక్కడనో దక్షిణ రష్యా సరిహద్దు ప్రాంతాలలో చేరి జర్మనీని పవిత్రముగా మసిచేయవలెను, ఎట్లా దాన్ని ధ్వంసము చేయవలెను అని షరతుల నిర్ణయం చేస్తున్నారని వదంతులు బయలు దేరినవి.

ఇప్పుడు బెల్జియంనుండి పూర్తిగా జర్మనులు తరిగివేయబడినారట. ఫ్రాన్సు సరిహద్దులో మిత్రమండలివారు కష్టపడి మూడుమైళ్ళు ముందుకు నడిచినారట. జర్మనీకి తూర్పులో ప్రష్యాయందు బడాపెస్టు నగరంలోనికి రష్యన్‌సేన చొరబడినది.

జపాను రంగములో మిత్రమండలివారు గెలుస్తున్నారని అంటున్నారు. బర్మాలో మాండలేదిక్కు ఇంగ్లీషు సైన్యాలు నడుస్తున్నవి. ఫిలిప్పైను దీవుల ముఖ్యపట్టణమగు మనిలా నగరాన్ని అమెరికనులు జపానునుండి లాగుకొన్నారు.

---

౧౨ లక్షల యాగం

హైద్రాబాదులోని సీతారాంబాగులోనికి నానా ప్రాంతాలనుండి ౨౦౦౦ బ్రాహ్మణులు చేరి అయినారు. అందరికిన్ని ఉచితంగా భోజనాలు పెట్టుచున్నారు. ౫౦ వంతు ఎక్కువమందికి విందు చేయడానికి గాను ఈ యేర్పాట్లు చేసినారు.

ఈ మహా యాగానికి ౧౦ లక్షల రూపాయలు తగులుచున్నవి. మందిరాలు ఎందుగా కట్టినారు. మంత్రాలుగట్టిగా చదువుచున్నారు. అగ్నిదేవునికి స్వాహాకారాలు మెండుగా జరుగుచున్నవి. ఇది ప్రపంచ కళ్యాణానికై జరుగు చున్నదట. బహుశః ఏ తత్ప్రభావముచేతనో కాలోలు అప్పుడే హిట్లర్ బోర్లపడినాడు. జర్మనీ ధ్వంస మవుతున్నది. శుక్రవారమునాడు ప్రారంభమైనది. ౧౧ దినాలు విరామముగా సాగును.

[illegible]

కిందటి నెల ఆదివారములో జరిగిన అఖిలభారత పత్రికా సంపాదకుల మహాసభ ౨౧మందితో కూడిన ఒక స్థాయిసంఘాన్ని ఎన్నుకొంది. స్థాయి సంఘములో దేశభాషలన్నిటికి ప్రాతినిధ్యం లభించేటట్లు సర్వజనాంగీకారమైన ఒకజాబితాను తయారు చేయడం మంచిదని సూచిస్తూ చాలామంది ప్రతినిధులు ఎన్నికలముందు ఉపన్యసించారు.

కాని "డాన్" పత్రికా సంపాదకులైన అల్తాఫ్ గారు యీ అభిప్రాయాన్ని వ్యతిరేకించారు. "ప్రజాస్వామ్య" పద్ధతిప్రకారం ఓటింగుపెట్టి ఎన్నికలు జరపాలని వాదించారు. ఎవరికి ఎక్కువవోట్లులభిస్తే వారు స్థాయిసంఘానికి ఎన్నుకోబడాలని ఉపన్యసించారు. సంఘ నిబంధనావళిలో మార్పులు జరగాలంటే పదిమంది వ్యతిరేకించినప్పటికీ నిబంధనావళి మార్పులకు వీల్లేదుగనుక అల్తాఫ్‌గారి ప్రతిపాదన అమల్లోకి వచ్చింది. హాజరైన ౨౦౦ మంది ప్రతినిధుల్లో ౫౦ మందికి పైగా ఎన్నికలకు నిలబడ్డారు. వారిలో ౨౧ మందికి వోట్లిచ్చారు. దేశభాషలన్నిటికి ప్రాతినిధ్యం ఉండాలనే సూత్రం గాలిలో ఎగిరిపోయింది. "ప్రజాస్వామ్య" విధానం ఆచరణలో శూన్యంఅయి కాగితంమీద మాత్రమే మిగిలిపోయింది. నాలుగు దినపత్రికలు అనేక వారపత్రికలు ఉన్న తెలుగుపత్రికా ప్రపంచానికి ఒక్కస్థానంకూడా లభించలేదు. ఈలాగే మహారాష్ట్ర ఒరియా, అస్సామీ పత్రికలకు కూడా ప్రాతినిధ్యం దొరకలేదు.

వచ్చేసంవత్సరమైనా ఇట్టిలోపం జరగకుండా చూడాలంటే సంఘనిబంధనావళిలో మార్పులు జరగాలి. లేదా తగినగుణముగల సాంప్రదాయాన్ని వ్రేళ్ళూనేటట్లు చూడాలి. కొత్త స్థాయిసంఘసభ్యులే విషయంలో శ్రద్ధవహించవలెనని కోరుచున్నాను. దేశం మొత్తం మీద తెలుగుమాట్లాడేవారిసంఖ్య ౩ కోట్లు. దేశభాషలన్నిటిలో మూడవస్థానం. అట్టి తెలుగుభాషకు స్థాయిసంఘములో ప్రాతినిధ్యం ఉండుట అత్యవసరం.

అధ్యక్షుడు ప్రతిసంవత్సరం నామినేషనుద్వారా మరొక ౪ గురికి స్థాయిసంఘంలో స్థానమిచ్చుట కవకాశం ఉంది. అందులో తెలుగుపత్రికలకు ఈ యేడాదిస్థానం కల్పించి. వాటి పూర్తిసహకారాన్ని పొందుకొనటం ఉత్తమం. ఈవిషయమై అధ్యక్షులు శ్రద్ధ తీసుకొంటారని అనిపిస్తున్నాను.

ఇదేసందర్భంలో, తెలుగుపత్రికా సంపాదకులకొక మనవి. ఆంధ్రరాష్ట్రంలోను, హైద్రాబాదు స్టేటులోను ఎన్నో తెలుగుపత్రికలున్నాయి. వాటి సంపాదకులందరు అఖిలభారత పత్రికాసంపాదకుల సంఘంలో సభ్యులుగాచేరి, దాన్ని బలపరుస్తూ, ముందుసంవత్సరమైనా మన పత్రికలకుప్రాతినిధ్యం సంపాదించవలసియుంది.

"పత్రికాశక్తి" కార్యాలయం బెజవాడ ౪-౨-౪౫ | కంభంపాటి సత్యనారాయణ ౧వ అఖిలభారత పత్రికా సంపాదక మహాసభకు (ప్రతినిధి)

సికింద్రాబాదు మున్సిపాలిటీ

మైసూరు గారు సికింద్రాబాదు కంటోన్మెంటును హైద్రాబాదు ప్రభుత్వానికిచ్చివేయుటలోని సిద్ధాంతాన్ని అంగీకరించినారు. అది యిచ్చివేయగా మిగిలిన కంటోన్మెంటు ప్రాంతాన్ని [illegible] చేయుచున్నారు. [illegible] గారు [illegible] (హా, సి. [illegible])

జాబు

మ॥ రా॥ శ్రీ. గోలకొండపత్రికాధిపతిగారికి,

అయ్యా యీక్రింద వ్రాయబడిన నా అభిప్రాయమును వెల్లడించగలరని ప్రార్థన.

ఆంధ్రసోదరులారా!

౧౨ వ ఆంధ్రమహాసభకు సూచింపబడిన అధ్యక్షులలో వంగారెడ్డిగారు అడ్వకేటు స్వంతప్రాక్టీసుగలవారు. - ౨, మందుముల నరసింగరావుగారు రయ్యతుపత్రికా సంపాదకులు, ప్రతిరోజు తమకాలమును అందమై వినియోగించవలసియుండును. కావున ఉమలాపురం కేశవరావుగారి అధ్యక్షపదవికి మనమందరము ఓటుయిచ్చిన ప్రతిజిల్లా పర్యటనచేయుటకు అవకాశము గలిగించుకొని ప్రజాసేవచేయ గలరని హెచ్చరించుచున్నాను.

ఇట్లు
పింగిలి తిరుమల్‌రావు తల్లాడ

౧౩వ పెండ్లాము

వెదకుతున్నాడు

అమృత సర్ పట్టణములో ౮౭ ఏండ్ల యువకుడు అబూరిరాబ్ మహమ్మదు అబ్దుల్‌హక్ అనే హకీమున్నాడు. అతడు వైద్యుడు. ఏమేమిచిట్కాలు సేవించినాడో యేమో యింతవరకు ౧౨ వివాహాలను చేసుకున్నాడు. వరుసగా వారు సంతానమిచ్చి చాలి పోయినారు. ఇంకా అతనికి ఆవ సర్వాలు చల్లారలేదు. ఎవరైనా పిల్లనిస్తారా అని విచారిస్తున్నాడు. అతని సంతానసైన్యం లెక్కలేనివిధంగా వృద్ధిచేయగా [illegible] తేలినవి. ౫౭ మంది [illegible] కొడుకులు, మనుమలు, మనుమరాళ్ళు ఉన్నారు. అతని చివరి [illegible] ఏండ్లవాడు. పెద్దపిల్లవానికి ౭౦ ఏండ్లు మాత్రమే యున్నవి.




సి. రా. ఆంధ్ర సారస్వత పరిషత్తు ప్రబోధ సప్తాహము

ఈ ౧౯౪౫ ఫిబ్రవరి ౨౧ బుధవారము నుండి ౨౮ బుధవారమువరకును "ప్రబోధ సప్తాహము" అనుపేర, రాష్ట్రమందంతటను పరిషత్ప్రచారసభలు జరుపు ఏర్పాట్లు చేయబడుచున్నవి. ఈ సభలు హైద్రాబాదు - సికింద్రాబాదు నగరములలోనే గాక పరిషత్తునకు ఇప్పటికి గల ౨౦ శాఖాస్థలములలోనే గాక మన నిజాంరాష్ట్రమందలి తెలుగు జిల్లాలన్నిటిలోను జరుగుట అవసరము. పరిషత్తు ఏర్పడిన ఈ రెండు సంవత్సరములలోనే దేశీయులకు దానిపై ఎంతటివిశ్వాసము, ప్రేమ, గౌరవములు కుదిరినవో ఏర్పడిన శాఖల సంఖ్యను బట్టియే యూహింపవచ్చును. ఇది రాష్ట్రమంతటికిని చెందిన సంస్థ యగుటచే అన్ని తెలుగుజిల్లాలవారు ఆ వారము దినములలో గొప్ప కృషిని సాగించి, నూతన శాఖలు స్థాపించి పరిషత్తు వ్యాప్తికి ఎక్కువతోడ్పడ వలయునని ప్రార్థించుచున్నాము. జరుపవలసిన ప్రచారసభలను గూర్చిన వివరములు ముందుముందు ఉత్సాహవంతులగు దేశీయులకు అందజేయగలము.

బిదురు వేంకటశేషయ్య
గౌ. కార్యదర్శి

ప్రభుత్వ ప్రకటన.

ఇండియాప్రభుత్వమువారు జపానువారాక్రమించుకున్న ప్రాంతాలనుండి చాలామంది జపానువారికి దారులుగా పనిచేస్తామని పారివస్తున్నారని తెలుపుచున్నారు. గతసంవత్సరం మార్చినెలలో ౧౨ మంది సిపాయిలు బెలుచిస్థానం తీరంలోదిగిరి. వారుదిగిన వెంటనే జపానువారి కుచేష్టలిట్టివని తెలుపుచు మరల మనసైన్యంలో చేరినారు. హైద్రాబాదు రాష్ట్రములోనికి అట్టివారువస్తే వెంటనే రాయిక్వాడుతో లేకపోలీసు అధికారిలో కలిసి యావత్తు బహిరంగం చేసుకోగలరు, అది ఉత్తమమార్గం.



Printed and Published by Ramakrishna Reddy at Golkonda Press, Editor S Praathpa Reddy, BA BL